నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
శుక్రవారం | 12 డిసెంబర్ 2025





## అంతర్జాతీయ వేదికపై సంచలనం సృష్టించిన సుండుపల్లి యువతి

**-మిస్ ఈకో ఇంటర్నేషనల్ ఇండియా 2025 విజేతగా షేక్ రీమా**

**-2026 అంతర్జాతీయ వేదికపై ప్రతిభను చూపునన్న షేక్ రీమా**

**సుండుపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా సుండుపల్లి నుంచి ప్రపంచ వేదికపై అసాధారణ ప్రతిభ చూపడానికి స్త్రీశక్తి ప్రతిరూపంగా షేక్ రీమా నిలిచింది. జైపూర్‌లో నిర్వహించిన గ్రాండ్ ఫినాలేలో మిస్ ఈకో ఇంటర్నేషనల్ ఇండియా 2025 విజేతగా నిలిచి అద్భుత ప్రదర్శన తో కిరీటం అందుకొని 2026వ సంవత్సరంలో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతినిధిగా వ్యవహరించు నున్నారు. ఈమె గురించి చెప్పాలంటే మిగతా 2లో



## మత్స్య సంపదను పెంపొందించడమే లక్ష్యం

### మత్స్యకారుల జీవితాలు మారాలి

**-ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా ఉంటుంది,,**

**-సోమశిల బ్యాక్ వాటర్ నందు చేప పిల్లలను వదిలిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**నందలూరు,మేజర్ న్యూస్:** మత్స్య సంపదను పెంపొందించి, మత్స్యకారుల భవిష్యత్తును మార్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పథకం ప్రవేశపెట్టిందని,ఇది మత్స్య సంపాదన పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడుతుం దని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నందలూరు మండలం కోనాపురం సోమశిల బ్యాక్ వాటర్ నందు మత్స్యశాఖ అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలసి చమర్తి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. అదేవిధంగా మత్స్యకారుల ఉపాధిని మెరుగుపరిచి,వారిని ఆర్థికంగా మెరుగుపరిచే లక్ష్యంతో నాణ్యమైన చేప పిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.చేప పిల్లల పెంపకాన్ని మిగతా 2లో

## క్రీడా స్ఫూర్తి అన్ని రంగాలలో ముఖ్యం

**-క్రీడాకారులకు భవిష్యత్తు బంగారం**

**-క్రీడలను ప్రోత్సహించేవారు ఎప్పుడు గొప్ప స్థానంలో ఉంటారు**

**-క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** క్రీడా స్ఫూర్తి అన్ని రంగాలలోనూ పనికొస్తుందని, క్రీడలలో గెలుపోటము లను సమానంగా తీసుకుని ముందుకు వెళ్ళగలిగితే భవిష్యత్తులో ఎదురయ్యే ఎటువంటి సవాలనైనా అవలీలగా ఎదుర్కోవచ్చని,మనిషికి క్రీడల మిగతా 2లో









## మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమాని లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టండి

**-అనుమతి లేకుండా ద్విచక్ర వాహనాలలో మార్పులు చేస్తే కఠిన చర్యలు**

**-రహదారులపై ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలి**

**-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**రాయచోటి,మేజర్ న్యూస్:** మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమాని లైసెన్సు రద్దు చేసేలా చర్యలు చేపట్టాలని, అనుమతి లేకుండా ద్విచక్ర వాహనాలలో మార్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, రహదారులపై ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలని, జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రహదారులపై భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ రహదారులపై భద్రత మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ అంశాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ సంవత్సరం రహదారులపై ప్రమాదాల వివరాలు, హిట్ అండ్ రన్ కేసులు, రహదారులపై భద్రత అవగాహన మిగతా 2లో

# అంతర్జాతీయ వేదికపై సంచలనం సృష్టించిన సుండుపల్లి యువతి

**(మొదటి పేజీ తరువాయి)**సుండుపల్లి మండలానికి చెందిన షేక్ జాహుద్ భాష, షేక్ షాహినా దంపుతుల రెండో సంతానమే షేక్ రిమా. ఆమె అన్న షేక్ మసుద్ భాష ప్రేమ ప్రోత్సాహంతో రీమా ఇంతటి స్థాయికి చేరడానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు. తండ్రి తండ్రులకు ప్రేమతో పాటు అన్న ప్రోత్సాహంతో ఆ విజయానికి ఆశ్రయం గా మారాయి. రీమా మోడలింగ్ లో మెరుగు క్రీడల్లో శక్తి, నృత్యంలో నైపుణ్యం అన్ని రంగాలలో రీమా చూపుతున్న బహుముఖ ప్రతిభ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది. పత్రికా ముఖంగా షేక్ రీమా మాట్లాడుతూ 2026వ సంవత్సరంలో భారతీయ ప్రతిభను ప్రపంచ వేదికపై చూపించినందుకు దృఢ సంకల్పంతో ఉన్నానని, నేను జన్మించిన ఊరైన సుండుపల్లి,నా రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్, నా దేశం గర్వపడేలా ప్రతిభ చూపించి 2026 లో భారత పేరును ప్రపంచ వేదికపై ప్రకాశింపచేస్తాను అని తెలిపారు.

# నార్జాల గురు ప్రసాద్ కర్మ క్రియలలో పాల్గొన్న కస్తూరి మాచినేని విశ్వేశ్వర నాయుడు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** పలువురి దశదిన ఖర్మ క్రియల లో పాల్గొని నార్జాల గురు ప్రసాద్ కి, పగడాల ఈశ్వరయ్య కి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కందుల గుండయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన కస్తూరి.అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు పట్టణంలోని బలిజ వీధి గ్రామ వాస్తవ్యులు నార్జాల గురు ప్రసాద్ మరియు రైల్వే కోడూరు మండలంలోని గుండాలపల్లిలోని పగడాల ఈశ్వరయ్య అదేవిధంగా చిట్వేలి మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కందుల గుండయ్య ఇటీవల స్వర్గస్తులైనందున గురువారం నాడు వారి స్వగృహం ల నందు జరిగిన దశదిన ఖర్మ క్రియలలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు. ఈ కార్యక్రమాలలో కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తుంగా లక్ష్మీనారాయణ, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు పలువురు కూటమి నాయకులు పాల్గొనడం జరిగినది.



# జాతీయస్థాయి పోటీలకు మడితాడు హైస్కూల్ విద్యార్థి



**సుండుపల్లె మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల మడితాడు విద్యార్థి షేక్ ఇషాన్ కు బేస్బాల్ అండర్-14 రాష్ట్ర జట్టులో చోటు దొరికింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబీదుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్వీ ఎస్ఐఐ జాతీయ స్థాయిలో నిర్వహించే బేస్ బాల్ క్రీడలకు మడితాడు జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి షేక్ ఇషాన్ జనవరి 2 నుంచి 6 వరకు ఢిల్లీ, లో జరిగే ఎస్.జి ఎఫ్ ఐ జాతీయ స్థాయి బేస్ బాల్, పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ క్రీడా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరులోని ఉన్నత పాఠశాల లో గత నెల 29 నుంచి ఈనెల ఒకటవ తేది వరకు జరిగిన అండర్-14 బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో విద్యార్థి షేక్ ఇషాన్ తన సత్తా చాటి జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికై నందుకు గాను ప్రధానోపాధ్యాయులు అబీదులా ఎస్టీయు నాయకులు ఆరిఫుల్లా ఉపాధ్యాయులు విద్యార్థి ఇషాన్ మరియు పిడి శివాజీ నాయక్ లకు శాలువ మెమోంటో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, తహసీన్ తో పాటు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తి అన్ని రంగాలలో ముఖ్యం



(మొదటి పేజీ తరువాయి)వలన మానసిక ఉల్లాసంతో పాటు,ఆరోగ్యం కూడా కలుగుతుందనీ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. గురువారం రాజంపేట మండలం, వెంకట రాజంపేట నందు గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వి రమణ ఆహ్వానం మేరకు గీతాంజలి ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 క్రికెట్ టోర్నమెంట్ ను తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలనీ, భవిష్యత్తులో సవాళ్లను ఎదుర్కోవాలి అంటే గెలుపు ఓటములను సమానంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంభావు వెంకటరమణ క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రతి ఏడు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, గ్రామాలలో ప్రతి నాయకుడు ఇలాంటి క్రీడా సంబరాలు నిర్వహించడం వలన యువతతో పాటు గ్రామంలో కూడా పండగ వాతావరణం ఏర్పడుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం కాసేపు క్రీడాకారులతో కలిసి మాట్లాడి ఆర్గనైజర్లు ఉద్దండపు అజయ్ శ్రీనాథ్, కే చరణ్ తేజ లను అభినందించారు. అనంతరం చమర్తి జగన్ మోహన్ రాజు బ్యాటింగ్ చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,క్రీడాకారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమాని లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టండి

**(మొదటి పేజీ తరువాయి)**కార్యక్రమాలు, బ్లాక్ స్పాట్లపై (ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలు) తీసుకున్న చర్యలు, తదితర అంశాలను వివరించారు. రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం 6 నుంచి 9 గంటల లోపు లేదా ఉదయం 6 గంటల లోపు జరుగుతున్నాయని, 80 శాతంపైగా ప్రమాదాలు జాతీయ రహదారులపైనే జరుగుతున్నాయని తెలిపారు. గత నవంబరు నెలలతో పోలిస్తే ఈ నవంబర్ నెలలో ప్రమాదాలు తక్కువగా జరిగాయని పేర్కొన్నారు. జిల్లాలో 02 అతిపెద్ద ప్రమాదాలు చోటుచేసుకున్నాయని ఈ ప్రమాదాలు పుల్లంపేట మరియు ములకలచెరువు దగ్గర జరిగాయని వివరించారు. జిల్లాలో జాతీయ రహదారులపై 26 బ్లాక్ స్పాట్లను గుర్తించామని వీటిపై చర్యలు తీసుకోవడానికి జాతీయ రహదారుల శాఖ పోలీస్ శాఖ మరియు ఆర్టీవో శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. లారీ డ్రైవర్లకు తగినంత విశ్రాంతి సమయం లేకుండా నడపడం వల్ల రోడ్డు ప్రమా ప్రమాదాలు జరుగుతున్నాయని, వారికి తగిన విశ్రాంతి సమయం ఇవ్వగలిగితే రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. అనంతరం రహదారులపై ప్రమాదాలను తగ్గించడానికి ఆర్ అండ్ బి శాఖ రవాణా శాఖ ఏపీఎస్ఆర్టీసీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. లారీ డ్రైవర్లకు తగినంత విశ్రాంతి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్ల అసోసియేషన్ కు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రుల లైసెన్సులు లేదా ఆ వాహన యజమానుల లైసెన్సు రద్దు చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ బ్లాక్ స్పాట్ల దగ్గర ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగించే బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పెట్రోలింగ్ వెహికల్ ఏర్పాటు చేయాలని, సుదూర ప్రాంతాలకు వెళుతున్న లారీ డ్రైవర్లు విశ్రాంతి తీసుకునేలా రెస్ట్ బే లను ఏర్పాటు చేయాలని జాతీయ రహదారి శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఉన్న అన్ని కళాశాలలో రహదారులపై భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్టిఓ ను ఆదేశించారు. పోలీసు శాఖ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా బైకులు నడిపే వారికి జరుగుతున్నాయని, వారిపై పర్యవేక్షణ పెంచి హెల్మెట్ లేని వారిపై చలానాలను విధించాలని మద్యం తాగి నడిపే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని 18 సంవత్సరాలు నిండని మైనర్లు రహదారులపై వాహనాలను నడపకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏపీఎస్ఆర్టీసీ బస్సులు రహదారి మధ్యలో నిలపకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బి శాఖ అధికారి సహదేవరెడ్డి, పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీవో ప్రసాద్ మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సంపదను పెంపొందించడమే లక్ష్యం



**(మొదటి పేజీ తరువాయి)**పక్కాగా పర్యవేక్షిం చాలని, నిర్లక్ష్యం వహించవద్దని సంబంధిత అధికారులను చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు,మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్




**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జేఏసీ నేతలు చేపట్టినటువంటి రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ప్రారంభించడం జరిగింది. సాయి లోకేష్ మాట్లాడుతూ రాజంపేట అన్ని విధాల అభివృద్ధి జరిగినటువంటి ప్రాంతం ఇంకా అభివృద్ధి జరగాలంటే రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్గా దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా జిల్లా కేంద్రం ప్రకటించాలని చెప్పి జెఎసి సభ్యులు పూల భాస్కర్ కోరగా ఈనెల 14 తారీఖున అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ ఉంది మదనపల్లికి వస్తున్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కావున జేఏసీ సభ్యులు మీ యొక్క మెమొరండంను తీసుకొని వస్తే కలిసి జిల్లా కేంద్రం చేసే విధంగా ముఖ్యమంత్రి ని ఒప్పించాలని తెలియజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షుడు డిఎల్ఆర్ మని ఆధ్వర్యంలో రాజంపేట మాజీ కౌన్సిలర్స్ మరియు పుర ప్రముఖులు పాల్గొనడం జరిగింది. తెలుగు దేశం సీనియర్ నాయకులు గుల్జార్ భాష ,జేఏసీ సభ్యులు పూల భాస్కర్ ,ప్రభాకర్, చల్లా సుధాకర్, డి ఎస్ రావు, లక్ష్మీనారాయణ, ఎస్వీ రమణ, రాజశేఖర్ నాయక్ మరియు దీక్షా శిబిరంలో ఈ దినం రిలే దీక్షలకు కూర్చున్న సభ్యులు.దీక్షా శిబిరంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో పాల్గొన్నవారు. డాక్టర్ దగ్గుబాటి నవీన్ కుమార్, ఇడిమడకల కుమార్, రాంనగర్ నరసింహా రేవూరి.కొల్లి రెడ్డయ్య నాయుడు, గుగ్గిళ్ళ చంద్రమౌళి, మనుబోలు వెంకటేశ్వర్లు, ముమ్మడి చిన్నయ్య, గునకల చిన్నా, పసుపులేటి సుధా, ఎస్కే కరీం, అంజిబాబు ఆచారి, నన్నూరి నాగరాజు, తాళ్లపాకరాజేష్,తలిశెట్టిరమేష్, ఎన్టీఆర్ కేశవ,పీరు సాహెబ్, మహమ్మద్ అలీ, సూరి, దాసరాజు వాణి మరియు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా రాజంపేట ను జిల్లా కేంద్రంగా చేయాలి

లేదంటే ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడపలోనే కొనసాగించాలి



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట ను జిల్లా కేంద్రంగా చేయాలని లేదంటే ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను యధావిధిగా కడపలోనే ఉంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయనను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఒంటిమిట్ట నుండి కడపకు వెళ్ళేందుకు 20 కిలోమీటర్లు మాత్రమే ఉందని అదే రాయచోటికి వెళ్లాలంటే 102 కిలోమీటర్ల దూరం ఉందని బస్సు సౌకర్యం కూడా సరిగ్గా లేదని తమకు న్యాయం చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు ఎంతో ప్రసిద్ధిగాంచిన రామాలయం కూడా ఒంటిమిట్టలో ఉందని,ఈ మండలంలోని ప్రజలందరూ కడప అయితే సౌకర్యంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారని వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.అన్ని విషయాలు విన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయం చేస్తామని చెప్పారన్నారు.ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అందరికీ ఆమోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, స్పెషల్



క్లాస్ కాంట్రాక్టర్ ఎస్పీ రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డే వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య, కో కన్వీనర్ కట్టా సుబ్బరాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు నామాల వెంకటయ్య, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ ఆలూరి నరసింహ ప్రసాద్ యూనిట్ ఇంచార్జ్ చంద్రపాల్. నరవకట్టుపల్లి మాజీ సర్పంచ్ భర్త వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు మొక్కలే ఆధారం

- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి
- విరివిగా మొక్కలు నాటిన వాలంటీర్లు




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వాలంటీర్లచే ప్రత్యేక శిబిరంలో భాగంగా అంకిశెట్టిపల్లి గ్రామపంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఇందులో సుమారు 100 మొక్కలను నాటి వాటికి నీరుపోయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ నేటి వాతావరణ కాలుష్యానికి మొక్కల పెంపకం చాలా అవసరమని ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కని నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించాడు. లేటు వాతావరణ లోపించి అకాల వర్షాలు మరియు క్లౌడ్ బ్రస్టర్ లాంటి ప్రకృతి వైపరీత్యాలు రావడానికి కారణం ఓజోన్ లేయర్ దెబ్బతినడం వల్లనే సంభవిస్తున్నాయన్నారు.దానిని నివారించాలంటే మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచితే సరిపోతుందన్నారు.అదేవిధంగా నేటి మొక్కలే భవిష్యత్తులో మహావృక్షాలు అవుతాయని అవి సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.అదేవిధంగా శిక్షణ శిబిరంలోని నేడు 6వ రోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకి బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణాలపైన,ఈ టీచింగుపైన అవగాహన కల్పించే దాంట్లో భాగంగా స్థానిక



మదనపల్లి శక్తి టీం సభ్యులు వచ్చి అనేక రకాలుగా వారికి వివరించారు.తర్వాత వాలంటీర్లచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు బాలరాజు శక్తిటీంసభ్యులు మునినాయక్, అంకిశెట్టిపల్లి టిడిపి పంచాయతీ ఇంచార్జ్ జంగాల వెంకట రమణ, పంచాయతీకార్యదర్శి రవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె ఎంపీపీగా చిటికి శ్యామల బాధ్యతలు..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల పరిషత్ అధ్యక్షురాలుగా కోసువారిపల్లి ఎంపీటీసీ వైస్ ప్రెసిడెంట్ చిటికీ శ్యామల కోటిరెడ్డి ఎంపికయ్యారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అబ్జర్వర్ జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఎంపీపీగా శ్యామలమ్మ ను కన్నెమడుగు ఎంపీటీసీ రెడ్డి మహేష్, ఎద్దుల వారిపల్లి ఎంపీటీసీ హరిత ప్రతిపాదించగా ఏడు మంది ఎంపీటీసీలు చేతులెత్తి ఆమోదించారు. మొత్తం 11 మంది ఎంపీటీసీలకు పదిమంది హాజరు కాగా మాజీ ఎంపీపీ అనసూయమ్మ గైర్హాజరయింది. ఎంపీపీగా శ్యామలమ్మ ఎన్నిక కావడంతో స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి ఆమెచే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్యామలమ్మ మాట్లాడుతూ తనకు ఈ అవకాశమిచ్చిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి, ఎంపీటీసీలకు మండలంలోని వైకాపా నాయకులు,



కార్యకర్తలు,ప్రజాప్రతినిధులకు రుణపడి ఉంటానని అదేవిధంగా అందరి సహకారంతో తంబళ్లపల్లె మండలాన్ని అభివృద్ధిలో అందలమెక్కిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప అధికారి ఎంపీడీవో పట్నాయక్, ఏవో థామస్ రాజా, ఎంపీటీసీలు పాల్గొనగా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ల్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

- అధ్యక్షులుగా కె.మహేష్,ప్రధాన కార్యదర్శిగా రాజారెడ్డి నియామకం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలో ల్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి.గురువారం జరిగిన అసోసియేషన్ ఎన్నికలు నిర్వహణకు రాష్ట్ర కమిటీ సభ్యులు మదనపల్లికి రావడం జరిగింది.ఇందులో భాగంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు శ్రీహరి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ల పర్యవేక్షణలో మదనపల్లి ల్యాబ్ ఓనర్స్ అసో సి యేషన్ కార్య వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.మదనపల్లి నూతన ల్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కె.మహేష్,ప్రధాన కార్యదర్శిగా రాజారెడ్డి,కోశాధికారిగా జోషి,ఉపాధ్యక్షులుగా షఫిలు ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు శ్రీహరి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్లు మదనపల్లి ల్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.అందరితో సమన్వయం చేసుకుని కమిటీని అభివృద్ధి పథంలో నడిపించడంతోపాటు,సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.అనంతరం జరిగిన సమావేశం లో మదనపల్లి ల్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ రోగులు మరియు ప్రజలను ఉద్దేశించి ల్యాబ్ ఓనర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమీక్షించడం జరిగింది.ముఖ్యంగా ప్రైస్ లిస్ట్,కొత్తగా వచ్చిన ల్యాబ్స్ స్టాండర్డ్స్ మరియు అన్ని రిజిస్ట్రేషన్ ఇబ్బందులను అధిగమించడానికి సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.

# చప్పడి సోదరుల చరవతో స్మశాన వాటికకు మరమ్మత్తులు



**సుందుపల్లి మేజర్‌న్యూస్ :** టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు , టిడిపి మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు చొరవతో వారి సొంత నిధులతో సుండుపల్లి మండల కేంద్రంలోని అగ్రహారం గుట్ట పక్కన ఉన్న హిందు స్మశాన వాటికు మరమ్మత్తులు చేయించారు. ఏళ్ల తరబడి కంపచెట్లతో పిచ్చి మొక్కలతో ఉన్న స్మశాన వాటికకు చప్పిడి సోదరులు మరమ్మతులు చేయించడం వలన సుండుపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, జగదీష్ స్వామి టిడిపినాయకులుచంద్రశేఖర్‌రాజు,సిద్దయ్య,మస్తాన్, పాపరాజు, వెంకటేష్, టిడిపి యువ నాయకులు మనోజ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోండి

మేనేజర్ ప్రవీణ్ కుమార్

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె ఐకెపి కార్యాలయంలో గురువారం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏపీఎం గంగాధర్ సహకారంతో మహిళా సంఘాలకు డాక్యుమెంటేషన్ చేసి ప్రతి సభ్యురాలు లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధికి బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ప్రతి సభ్యురాలు రుణం పొందడంతో పాటు చెల్లింపులు సైతం సకాలంలో చెల్లించి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఏపీఎం గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిసిలు కత్తి నరసింహులు, రమణ,ఆదిలక్ష్మి,భాష,సంఘమిత్రలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ ప్రపంచానికి దారితీసే పాఠాలు

## అమెజాన్ హెచ్ఆర్ స్పెషలిస్ట్‌తో ఎంబీఏ ఇంటరాక్షన్ సెషన్




**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో "బిల్డింగ్ బ్రిడ్జెస్: ఫ్రమ్ క్యాంపస్ లెర్నింగ్ టు కార్పొరేట్ లీడర్‌షిప్" అనే అలుమ్ని–స్టూడెంట్ ఇంటరాక్షన్ కార్యక్రమం గురువారం విజయవంతంగా నిర్వహించబడింది. అమెజాన్ హైదరాబాద్‌లో హెచ్ఆర్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్న ముజీబ్ బాషా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో స్ఫూర్తిదాయకంగా సంభాషించారు. ఈ సందర్భంగా ఎస్. ముజీబ్ బాషా కార్పొరేట్ రంగంలో విద్యార్థులు ఎదుర్కొనే అవకాశాలు మరియు సవాళ్లు, కెరీర్‌లో ఎదగడానికి అవసరమైన కీలక నైపుణ్యాలు, ప్రొఫెషనలిజం, టీమ్‌వర్క్, లీడర్‌షిప్ క్వాలిటీస్, మరియు సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఇంటర్వ్యూలలో ఎలా ప్రవర్తించాలి, హెచ్ఆర్ దృష్టిలో అభ్యర్థుల అంచనా విధానం, ఆకర్షణీయమైన రిజ్యూమ్ తయారీ వంటి అంశాలను ప్రాక్టికల్ ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. అదనంగా, ఎం.ఎన్.సీ కంపెనీల్లో కెరీర్ నిర్మాణం, ట్రైనింగ్ డెవలప్‌మెంట్ అవకాశాలు, పెర్ఫార్మన్స్ అప్రైసల్స్, కమ్యూనికేషన్ నైపుణ్యాల అవసరం మరియు మారుతున్న టెక్నాలజీలపై నిరంతర అవగాహన గురించి విలువైన సూచనలు అందించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఎంబీఏ విభాగాధిపతి డా. టీ. నవనీత మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కార్పొరేట్ కల్చర్‌పై అవగాహన పెంపొందించడమే కాకుండా, కెరీర్ ప్లానింగ్‌కు అవసరమైన స్పష్టతను కూడా అందిస్తాయని అన్నారు. ఎంబీఏ ఫ్యాకల్టీ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం

## మిట్స్ యూనివర్సిటీలో అతిథి ఉపన్యాసం – ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ క్రిష్ణారెడ్డి చిట్రెడ్డి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగం వారు ఎంట్రప్రెన్యూర్ షిప్ ఇన్ ఇండియా : ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజెస్ ఫర్ యంగ్ మైండ్స్" అనే అంశంపై గురువారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ క్రిష్ణారెడ్డి చిట్టెడి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పారిశ్రామికవేత్తగా ఎదగడానికి ఉన్న మెళకువలను ప్రాముఖ్యతను వివరించారు. టెక్నాలజీ పురోగతి,డిజిటల్ సేవలు, ఈ–కామర్స్,ఫిన్‌టెక్,కృత్రిమ మేధస్సు,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి రంగాల్లో కొత్త వ్యాపారాలు స్థాపించేందుకు విస్తృత అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. భారతదేశంలో యువ పారిశ్రామిక వేత్తలకు లభిస్తున్న అవకాశాలు,స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో ఉన్న వనరులు,ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు,డిజిటల్ యుగంలో వచ్చే కొత్త వ్యాపార మార్గాలు గురించి సమగ్రంగా వివరించారు. అలాగే యువత ఎదుర్కొనే సవాళ్లు,మార్కెట్ పోటీ,ఆర్థిక వనరుల సమీకరణ,సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఎంతో సహాయ,సహకారాలను అందిస్తున్నాయని,వాటిని విద్యార్థులు ఏవిధంగా అందిపుచ్చుకోవాలో తెలియజేశారు. ఇప్పటికే ప్రభుత్వప్రైవేట్‌విశ్వవిద్యాలయాలలో అందుబాటులో ఉన్న ఎన్.బిఎంఎస్ఎంఈ, కెవిఐసీ,ఎ న్ఎస్ఐసీ,ఎన్ఎస్ఐడిబి వంటి పథకాల గురించి తెలియజేశారు. విద్యార్థులకు ఎన్నో ఆలోచనలు ఉంటాయని,ఆ ఆలోచనల నుండి వాస్తవికతకి ఎలా తీసుకెళ్లాలో ముందుగా తెలుసు కోవాలన్నారు. దేశం ప్రగతిపథంలో ముందుకెళ్లా లంటే పరిశ్రమలనుఅభివృద్ధిచేయడంచాలా ముఖ్యమని తెలిపారు. ఈకార్యక్రమంలోప్రిన్సిపాల్‌డాక్టర్ పి.రామ నాథన్, ప్రొఫెసర్ అండ్ డీన్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి,కో–ఆర్డినేటర్ కె.ఎలియ్యవిద్యార్థులు పాల్గొన్నారు.



# విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ▪ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆగ్రహం ▪ మున్సిపల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే కార్యాలయంలో సిబ్బంది ఎంత మంది అందుబాటులో వున్నారు.ప్రజల సమస్యల ఏ మేరకు పరిష్కారం అవుతున్నది,సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఉదయం ప్రజలు తమ సమస్యలపైన అధికారులను కలవడానికి కార్యాలయానికి వస్తే అందుబాటులో లేకపోవడం వలన కలిగే అసౌకర్యంపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు లక్షల జనాభా కలిగిన పట్టణంలో సిబ్బంది బాధ్యత రాహిత్యంగా వ్యవహారిస్తే సహించబోమన్నారు. ప్రతి రోజు ఉదయం 10:30 నుండి 12:30 వరకు మున్సిపల్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం పనివేళల్లో సిబ్బంది బయట ఉండటంపైన ప్రజలకు జరిగే అసౌకర్యంపైన అసహనం వ్యక్తం చేశారు. కమీషనర్ ఉదయం ఆరు గంటలకే క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని,ఈ పరిస్థితిలో ఇంజనీరింగ్ ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,పారిశుధ్య విభాగం,తాగు నీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణతో అన్నివిభాగాలు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అయితే సిబ్బంది వైఖరిలో మార్పు రాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పీలేరు మార్కెట్ యార్డ్‌లో పసుపులేటిహరి ప్రసాద్-పురం రామమూర్తి మర్యాదపూర్వక కలయిక

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు టీటీడీ బోర్డు మెంబర్ హరి ప్రసాద్, పీలేరు మార్కెట్ యార్డ్ ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తిని మర్యాదపూర్వకంగాకలిసిపలుకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామమూర్తి, హరి ప్రసాద్‌లను కూటమి నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పరస్పర అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ప్రాంత అభివృద్ధి, రైతుల సంక్షేమంపైచర్చించారు. నాయకులు మాట్లాడుతూ, పీలేరు ప్రాంత రైతుల సమస్యలను త్వరితగతిన



పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధి, రైతులకు మెరుగైన ధరలు, సౌకర్యాల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. రైతులు శ్రమించి పండించే పంటకు న్యాయమైన ధర దక్కేలా ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకునేందుకు తామంతా కలిసి పనిచేస్తామని తెలిపారు. ప్రాంత అభివృద్ధికోసంరాజకీయ భేదాభిప్రాయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి పీలేరు మార్కెట్ యార్డ్ మరింతఅభివృద్ధిచెందడానికిఅవసరమైన చర్యలపై చర్చిస్తూ, రైతులకు అనుకూలమైన విధానాలను అమలు చేయడంలో ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు జనసేన నేత కలప రవి, నాయకులు మోహన్ కృష్ణ, గజేంద్ర, కిషోర్, మహేష్, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రామాపురం తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్



**రామాపురం,మేజర్‌న్యూస్ :** రామాపురం మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ తాహసిల్దార్ కార్యాలయ సిబ్బందితో పిజిఆర్ఎస్ రి సర్వే తదితర అంశాలపై సమీక్షించి కార్యాలయం సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం రాయచోటి డివిజన్లోని 08 మండలాలకు సంబంధించిన 41 వెబ్ ల్యాండ్ మార్పుల దస్త్రాలపై చర్యలు తీసుకునేందుకు స్వయంగా క్షేత్ర క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత మండల తాసిల్దారులతో చర్చించి సదరు దస్త్రాలపై చర్యలు తీసుకున్నారు.

# నాలుగవ సెమిస్టర్ ఫలితాల్లో ఆదిత్య విద్యార్థుల ప్రభంజనం

## – అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ఎస్వీ యూనివర్సిటీ గురువారం విడుదల చేసిన డిగ్రీ నాలుగవ సెమిస్టర్ ఫలితాలలో బి.కొత్తకోట పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు యూని వర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. బీకాం కంప్యూటర్స్ నందు ఎం.జ్యోతిక 93.4%, సి.ప్రకాష్ 91.8%, పి.చంద్ర వర్ధన్ 91%,బి.మనోజ్ 90.6%, పి.ప్రతిభ 90% సాధిం చారు. బీఎస్సీకంప్యూటర్ సైన్సులో ఎస్.కీర్తన 92%, జి.స్నేహాంజలి 91.6%,కే.తనుషా 90.5%, పి.ఉజ్మ సుల్తానా 90.3% మార్కులతో సత్తచాటారు. బిసిఏ కంప్యూటర్ అప్లికేషన్సులో డి.పవిత్ర 91.7%,కే.ఆసిఫా 90.1% సాధించారు. ఇందులో 11 మంది విద్యార్థులకు 90 శాతంపైన 68 మందివిద్యార్థులు డిస్టింక్షనులోఉత్తీర్ణతసాధించారు. కామర్స్ సబ్జెక్టులో ఒక్కరు, మ్యాథెమాటిక్స్‌లోఐదుగురు100/100మార్కులు సాధించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ఎల్.ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్‌బి.రాజేంద్రనాయక్ అధ్యాపకులు అభినందించారు. భవిష్యత్తులోమరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దశదినకర్మకాండలో నివాళులర్పించిన రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ప్రసాద్ బాబు

**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** చిన్న మండెం మండలం చాయి బండ గ్రామంలో గల ఒంటిల్లు దగ్గర కడవకూటి వెంకటరమణ దశదిన కర్మకాండలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టిడిపి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శుభవార్త ప్రసాదబాబు పాల్గొని నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆయన సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ సర్పంచ్ జయ శంకర రెడ్డన్న సాయికొండ గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వం పాఠశాలలో అట్టహాసంగా వీడ్కోలు వేడుక (చీరియో 2కె25)

▪ అబ్బురపరిచిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ▪ హాజరైన విద్యాసంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి




**కురబలకోట,మేజర్ న్యూస్** : విశ్వం సిబీఎస్ఈ పదవపన్నెండవ తరగతి–2025 విద్యార్థులందరికీ హృదయపూర్వకవీడ్కోలు పలికింది. ఈ కార్యక్రమాన్ని తొమ్మిది మరియు పదవ తరగతి విద్యార్థులు నిర్వహించారు. ఈ వేడుక భావోద్వేగ క్షణాలు, సంగీతం నృత్య ప్రదర్శనలతో నిండి పోయింది. సీనియర్లకు వారి భవిష్యత్ ప్రణాళికలకు శుభాకాంక్షలు తెలియజేయడానికి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి వచ్చారు. సర్వత్రా శ్రేయస్సు కలగాలని సర్వశక్తిమంతుడైన దేవుని ఆశీస్సుల కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక మంగళ హారతి ఇచ్చారు. పాఠశాల వారి సహకారానికి అవుట్‌గోయింగ్ విద్యార్థులను సత్కరించి,ప్రశంసించారు. వారు తమ అనుభవాలు,జ్ఞాపకాలు మరియు జ్ఞానోదయమైన మాటలను పంచుకున్నారు. తరువాత నృత్యం,గానం,సంగీత ప్రదర్శన, స్టాండ్ అప్ కామెడీ మరెన్నో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఉపాధ్యాయుల నిర్వహించిన కుంభ హారతి కార్యక్రమం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ఒక శకానికి ముగింపు పలికింది,కానీ సీనియర్ల జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. వారి భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలోనూ వారికి విజయం మరియు ఆనందాన్ని కోరుకుంటున్నామన్నారు. విశ్వం విద్యాసంస్థల అధినేత



ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను బాగాచదువుకొనిమంచి మార్కులు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మరియు విశ్వవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించాలని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రోస్లిన్ ప్రియా మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

# గుండ్లపల్లిలో వాటర్ షెడ్ మహోత్సవం..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** :
తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి సచివాలయం లో గురు వారం చైర్మన్ పెద్ద శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాటర్షెడ్ మహోత్సవం రైతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ కాజా మొహిద్దీన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత, మట్టి పాడు, వర్ష నిర్భర వ్యవసాయం సమస్యలకు వాటర్ షెడ్ తో పరిష్కారం అయినట్లు చెప్పారు. వాటర్ షెడ్‌లో సహజంగా వర్షపు నీరు చేరే ప్రాంతంలో నీటి నిల్వ, నేలను కాపాడడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం వాటర్ షెడ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం వాటర్ షెడ్ లో నిర్మించిన నీటి వనరుల వద్ద ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌలాలి, వాటర్ షెడ్ మెంబర్లు,డబ్ల్యూ సి సిబ్బంది ఆంజనేయులు, సాంబశివ,రైతులు తదితరులు పాల్గొన్నారు.




# దేశ అభివృద్ధికి మాజీ ప్రధాని వాజపేయి సేవలు అమోఘం

▪ 14వ తేదీ జరిగే ఆయన విగ్రహావిష్కరణకు కూటమి శ్రేణులు తరలిరావాలి ▪ జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : భారతదేశ సౌభాగ్యానికి తన జీవితాన్నే అంకితం చేసిన మహా పురుషుడు అటల్ బిహారి వాజపేయి అని జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ మరియు జనసేన పార్టీ మదనపల్లి ఇంచార్జి గంగారపు రాందాస్ చౌదరి కితాబునిచ్చారు. గురువారం స్థానిక కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన మదనపల్లి పట్టణం అన్నమయ్య సర్కిల్ నందు మాజీ ప్రధాని మంత్రి అటల్ బిహారి వాజపేయి విగ్రహ ఆవిష్కరణకి జనసేన,తెలుగుదేశం,భారతీయ జనతా పార్టీ కూటమిలోని మూడు పార్టీల నాయకులు,కార్యకర్తలు,జనసైనికులు,వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హిందువులకు ఆరాధ్య దైవం కలియుగ వెంకటేశ్వర స్వామి పరకామణిలో చోరీ జరిగితే అది ఏమైనా పెద్ద చోరీనా అని,తిరుమల లడ్డు గురించి అదేదో గుడి అంట లడ్డు అంట అని హేళన చేస్తూ మాట్లాడారని పరమ పవిత్రమైన వెంకటేశ్వర స్వామి పరకామణిలో దొంగతనం చేస్తే దానిని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సమర్థిస్తాడా అంటూ నిప్పులు చెరిగారు. రాష్ట్రాన్ని ఐదు సంవత్సరాలు పాలించిన మదనపల్లిని జిల్లా చేయమని రెండు సంవత్సరాలు కాలం పాటు గొంతెత్తి పోరాటాలు చేసిన కనీసం పిలిచి మాట్లాడక పోగా,ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మదనపల్లి జిల్లాను ప్రకటిస్తే మదనపల్లిలోని వైసీపీ నాయ కులు, కార్యకర్తలు గాని ప్రెస్ మీట్ పెట్టి మదనపల్లి జిల్లాను ప్రకటించడం స్వాగతిస్తున్నామని చెప్పే ధైర్యం కూడా లేకపోయిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్,రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపాసురేంద్ర,బీసీనాయకులు బండి మనోహర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లిక, పట్టణ ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డమ్మ,ఏఎంసి డైరెక్టర్ గడ్డం లక్ష్మీపతి,పట్టణ ఉపాధ్యక్షులు పురం నగేష్,రాజారెడ్డి, మదనపల్లి రూరల్ మండలం ఉపాధ్యక్షులుసువారపుచంద్రశేఖర్,రామ సముద్రం మండల ఉపాధ్యక్షులు చాకలి విశ్వనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి జవలి మోహన్ కృష్ణ, వరికోళ్ల నాగరాజు,పట్టణ సెక్రెటరీ జనార్ధన్, గుమ్మిశెట్టి గోపాలకృష్ణ, శరవణ,రామ్మోహనలు పాల్గొన్నారు.

# సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యంపై న్యాయవాదుల నిరసన

న్యాయమూర్తులకు ఫిర్యాదు చేసిన న్యాయవాదులు




**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్:** సివిల్ కేసులో జోక్యం చేసుకోవద్దని హిందూపురం న్యాయవాది అబ్దుల్ రహీం సర్కిల్ ఇన్స్పెక్టర్ ను అడిగినందుకు న్యాయవాదిని దుర్భాషలాడి స్టేషన్ నుండి గెంటివేసినసర్కిల్ఇన్స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని రాయచోటి బార్ అసోసియేషన్ న్యాయ వాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించి మెయిన్ గేట్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష ఉపాధ్యక్షులు ధనంజయ్ కుమార్, ఐఏఎల్ నాయకులు ఆనంద్ కుమార్, టి ఈశ్వర్ ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి, సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుయోధన,అడిషనల్ జూనియర్ తేజస్విని లను కలిసి సివిల్ కేసుల్లో పోలీసుల జోక్యం ఎక్కువైందని కోర్టు వారు ఇంజక్షన్ ఇచ్చినప్పటికీ ఇంజక్షన్ చెల్లదని పోలీసులు వ్యంగంగా మాట్లాడుతున్నారని న్యాయ మూర్తులకు ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాలను దిక్కరించడం అంటే రాజ్యాంగాన్ని ధిక్కరించడ మేనని ఈ సంస్కృతి బాధితుల హక్కులకు భంగకరమ వుతుందని ఆర్థిక బలం అంగ బలం ఎవరికి ఉంటే పోలీసులు వారికి వత్తాసుపలుకుతూ న్యాయమూర్తులు ఇచ్చే ఆదేశాలను తుంగలోతొక్కుతున్నారని ఇది న్యాయ వ్యవస్థస్వతంత్రప్రతిపత్తికిభంగకరమని బాధితులు హక్కులకు భంగకరమని ఇలాంటి పరిస్థితులను పోలీసుల ప్రవర్తనను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని న్యాయ వాదులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు కందుకూరి ఈశ్వరయ్య,చిన్నయ్య, టీవీ రమణ , రామాంజనేయులు, హెూమయోన్ భాష, నాగ ముని,ఇలియాస్‌భాష,వరలక్ష్మి, మాధవి, శివ కుమార్,నాగేంద్ర ,అంజి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సీఐ టీవీ కొండారెడ్డి




**గాలివీడు,మేజర్‌న్యూస్** : ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పేరిగిపోతున్నాయని వీటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లి సిఐ టీవీ కొండారెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని తూముకుంటలో పంచాయతీలో ఫైబర్ నేరాలు దొంగతనాలు రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వేగంగా పోవడం వలన తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని కావున ప్రతి ఒక్కరు హెల్మెట్ ను ధరించాలని పేర్కొన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు పల్లెలకు వచ్చినట్లు అయితే వెంటనే తమకు సమాచారాన్ని అందివ్వాలని తెలిపారు. ప్రస్తుతం డ్రగ్స్ బారినపడి యువత వారి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఇలాంటి అలవాట్లకు ప్రతి ఒక్కరు స్వస్తి పలకాలనితెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రామకృష్ణ పోలీస్ సిబ్బంది ఈశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్‌కు నియామక ప్రతిని అందజేసిన ఈవో



**సంబేపల్లి, మేజర్ న్యూస్** : దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ కు నల్ల గంగమ్మ ఆలయ ఈవో కొండారెడ్డి గురువారం బోర్డు సభ్యులుగా నియామక ప్రతిని అందజేశారు. మర్యాదపూర్వకంగా చైర్మన్ ను కలిసి అభినందనలు తెలిపారు. చైర్మన్ తో కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి మాజీ సర్పంచ్ గోపాల్, పిఎన్ కాలనీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండమర్ల రామచంద్ర నాయుడు, భూషణం శ్రీనివాసులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని మానసిక ఉల్లాసాన్నిమనోస్థైర్యాన్ని పెంపొందిస్తాయి

జాతీయ దివ్యాంగ క్రికెట్ క్రీడాకారుడు అలుసూరి శివకోటి

**నందలూరు మేజర్‌న్యూస్:** అల్ హాది వెల్ఫేర్, హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్‌లి సహకారంతో డిసెంబర్ 10వ తేదీన అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కడప నగరం నందు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి జాతీయ దివ్యాంగ భారత క్రికెట్ క్రీడాకారుడు అలుసూరి శివకోటి ప్రసంగిస్తూ క్రీడలు అనేవి ప్రతి ఒక్క విద్యార్థి మరియు యువత జీవితాల్లో ఆత్మ విశ్వాసాన్ని, మనోస్థైర్యాన్నీ మరియు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు. అలాగే క్రీడల పట్ల మక్కువతో, ఏకాగ్రతతో మీ ముందున్న లక్ష్యాన్ని చేధించడంలో కష్టపడి పని చేస్తే భవిష్యత్తులో మరింతఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన విద్యార్థులకు, యువతకు పలుకీలకసూచనలు,సలహాలుచేయడంజరిగింది. కార్యక్రమంలో అలుసూరి శివకోటిని విద్యార్థులు, మేధావులు, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ కమిటీ అల్ హాది వెల్ఫేర్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ అసోసియేషన్ వారంతా జాతీయస్థాయిలో క్రీడల్లోభారతదేశానికివివిధసేవలందించినశివకోటిని ఘనంగా సత్కరించారు.



## గుండెపోటుతో హెూంగార్డ్ వేణు గోపాల్ మృతి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం కొత్తపేట చెందిన ఆంజనేయులు కుమారుడు వేణుగోపాల్ (43) గురువారం ఉదయం గుండెజబ్బుతో మృతి చెందారు. ఆయన పీలేరు, మొలకలచెరువు చెక్ పోస్ట్, కెవిపల్లిలో విధులు నిర్వహించారు. గురువారం ఉదయం గుండె నొప్పితో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే క్రమంలో ఉదయం 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ఆయనకు భార్య, హేమ శ్రీ కుమార్తె ఇంటర్ చదువుతుంది.ఆయన మృతి చెందిన ఘటన తెలియడంతో తోటి పోలీసులు, హెూంగార్డులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



## ఫలించిన తల్లెం భరత్ కృషి

రెవిన్యూ అధికారులకు కృతజ్ఞతలు

**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలం మంగంపేట గ్రామ పంచాయతీలోనీ కాపు పల్లి,అగ్రహారం, హరిజనవాడ, అరుంధతివాడల నందు రేషన్ బియ్యం కోసం ప్రతి నెల మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోంది. సమస్యను పరిష్కరించాలని డిఆర్ సి సి సభ్యులు, రాయలసీమ బూత్ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి గారి పలుమార్లు సబ్ కలెక్టర్ , తాసిల్దార్ గార్ల దృష్టికి తీసుకెళ్లగా తిరిగి రేషన్ సరఫరా పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మొక్కవోని ప్రయత్నంతో ప్రత్యేక శ్రద్ధతో తమ గ్రామాల్లో తిరిగి రేషన్ సరఫరా ఈరోజు నుండి జరుగుతున్నందున కాపుపల్లి, అగ్రహారం, అరుంధతి వాడ, హరిజనవాడ గ్రామస్తులు డిఆర్సిసి సభ్యులు , రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డికి, సబ్ కలెక్టర్ భావనకి, తాసిల్దార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి తమ హర్షం వ్యక్తం చేశారు.





## పుల్లంపేట గ్రామ పంచాయతీలో స్వచ్ఛతా కార్యక్రమం

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ స్థల ఆరోగ్యం, పర్యావరణ స్వచ్ఛత కోసం స్పెషల్ స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పుల్లంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీ కె. ముత్యయ్య ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కూడుకున్న చెత్త దిబ్బలను సమగ్రంగా తొలగించడం జరిగింది. అలాగే, వీధుల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నిలబెట్టేందుకు బ్లీచింగ్ పౌడర్ సున్నం చల్లడం ద్వారా శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అంతా సక్రియంగా పాల్గొని, గ్రామాన్ని క్రమశిక్షణతో, స్వచ్ఛంగా మార్చేందుకు కృషి చేశారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమానికి సహకారం అందించారు.సర్పంచ్ ఆకేపాటిశ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రక్రియలో భాగస్వామ్యం ఇచ్చిన గ్రామస్తులకు,పంచాయతీసిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వారు, “గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవడం అందరి బాధ్యత. నిత్యం స్వచ్ఛతను పాటించడం ద్వారారోగాలువ్యాపించకుండానివారించవచ్చు”అని ప్రత్యేకంగా పేర్కొన్నారు.





# అయ్యప్పనామ స్మరణతో మార్మోగిన మదనపల్లె



– మత సామరస్యానికి అద్దంపట్టిన గ్రామోత్సవం – పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు,పుర ప్రజలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రెండో శబరి మలగా పేరుపొందిన మదనపల్లి అయ్యప్ప దేవస్థానం గురువారం ఉదయం నుండి కన్నుల పండుగ భక్తిశ్రద్ధల మధ్య గ్రామోత్సవ ఊరేగింపు జరిగింది.శ్రీ అయ్యప్ప స్వామి రథంపై ఆశీనులై భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం పట్టణ పురవీధుల్లో కేరళ వాయిద్యాలు, దేవరెద్దులు, మంగళ వాయిద్యాలు,స్వామివారి నృత్యాలు, చెక్క భజనలు,అయ్యప్ప స్వాము లతో ఘనంగా ఆధ్యాత్మిక వాతావరణంలో ముందుకు సాగింది. మతసామరస్యానికి అద్దం పడుతూ ముస్లింలు సైతం భక్తితో అయ్యప్ప స్వామి ఊరేగిం పులో పాల్గొని భక్తులకు ఫలహారాలు అందజేశారు. శ్రీకృష్ణకళ్యాణమండపయాజమాన్యం శశికుమార్ అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు.తిరుమల గ్రానైట్ అధినేత కేరళ వాయిద్యాలకు నగదునువిరాళంగాఅందజేశారు.స్వామి వారి భక్తులుస్వచ్ఛందంగావచ్చి స్వామికి మంగళ హార తులు పట్టి,కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుని భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు మార్పూరి సుధాకర్ నాయుడు, జర్మన్‌రాజు,ఆనంద్,శివమూర్తి,హేమంత్ ,మహేష్, నాగరాజు, వేణుగోపాల్, భగవాన్,బండి బాలాజీ, అమర,బాలకృష్ణ, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

## బసవరాజ జూనియర్ కళాశాలకు సౌండ్ బాక్స్,మైక్ సెట్ బహుకరణ

▪ కళాశాల పూర్వవిద్యార్థి,టిడిపి నేత సుకుమార్ బాబు ▪ కృతజ్ఞతలు తెలిపిన ప్రిన్సిపాల్,విద్యార్థులు



**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** బసవరాజ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వపు విద్యార్థి, టిడిపి సీనియర్ నాయకులు,విశ్రాంత విజిలెన్స్ డీఎస్పీ సుకుమార్ బాబు రూ.20 వేలు విలువైన సౌండ్ బాక్స్,మైక్ సెట్ వితరణ చేశారు. ఈ సందర్బంగా గురువారం బి.ఆర్.జి.జే.సి ప్రిన్సిపాల్ దయానంద రాజు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి సుకుమార్ బాబు ఎంతో సహ కారం అందిస్తున్నారన్నారు.ఇప్పటికే విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి అవసరమైన స్టీల్ ప్లేట్లు,గ్లాసులు అందజేశారన్నారు.అదేవిధంగా వాలీబాల్ నెట్స్, వాలీబాల్స్,క్రికెట్ కిట్లను విద్యార్థులకు అందజేసి వారి క్రీడాభివృద్ధికి దోహదపడ్డారని కొనియాడారు. సుకుమార్ బాబుకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సుకుమార్ బాబు మాట్లాడుతూ తాను చదువుకున్న బసవరాజ కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందజేయడం జరుగుతోందన్నారు.ఇది తనకు ఎంతో ఆనందాన్ని స్తోందన్నారు.విద్యార్థులు అధ్యాపకులు చెప్పిన పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని,ఓ ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు.తద్వారా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు.అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సాయిబాబా రజక సేవా సంఘం గుర్తింపు కార్డులను,లేబర్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి



**పీలేరు మేజర్ న్యూస్ :** శ్రీ సాయిబాబా రజక సేవా సంఘం పీలేరు స్థానిక తిరుపతి రోడ్డు నందు ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించడం జరిగినది మొదటిగా గుడి పూజా కార్యక్రమాలు మొదటిగా మన రజక సంఘం అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య మరియు ప్రధాన కార్యదర్శి మల్లెల నాగరాజు ధన్యవాదాలు తెలుపుతూ ప్రారంభిస్తూ మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులందరూ కూడా వారి వారి గుర్తింపు కార్డులను మరియు లేబర్ ఇన్సూరెన్స్ కావాల్సిన ఆధార్ కార్డు తదితరులు అన్నీ కూడా చేయడం జరిగినది అలాగే రాబోయే కాలంలో శ్రీ సాయిబాబా రజక సేవ సంఘం సంఘం కోసం సభ్యులందరి సమచిత స్థానం కోసం పోరాడు తానని అదేవిధంగా ఈ సంఘం యొక్క అభివృద్ధికి చేస్తాననితెలియజేయడంజరిగినదిఅలాగే ఉపాధ్యక్షుడు జీవ వెంకటరమణ కార్యదర్శి జి రాఘవయ్య కే సోమశేఖర్లు మాట్లాడుతూ ఈ సంఘం అభివృద్ధి కోసం మావంతు మేము కృషి చేస్తామని తెలియజేయడం జరిగినది అలాగే ఈ సంఘం యొక్క ట్రెజరర్ సి రెడ్డప్ప సుబ్రహ్మణ్యం ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రసాద్ ఎం విశ్వనాథ్ కే హరిబాబు కేమలత డైరెక్టర్లు ఏ నారాయణమ్మ ఎం మల్లికార్జున జి నాగన్న వీరు కూడా సభ యొక్క నియమ నిబంధన పాటిస్తూ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు అలాగే ఈరోజు మన సాయిబాబా రజక సేవా సంఘం సభ్యులుగావాళ్ళుకూడాపాల్గొని వారు పేరుపేరునా ఈఅభివృద్ధికి కృషి చేస్తామని సంఘం కట్టుబాట్లకు కట్టుబడి ఉంటామని తెలియజేశారు వారిలో సభ్యులుఏరత్నయ్య కేగోపాల్ ఏరెడ్డప్ప కే వెంకటరమణకేరామకృష్ణఎస్ సావిత్రమ్మ ఎస్ మల్లికార్జున శ్రీ వెంకటరమణ జి రామానుజులు ఆర్ రెడ్డి ప్రసాద్‌పిశివకుమార్ ఏశ్రీనివాసులు ఏం విశ్వనాథ్ ఎం శంకర జి అయ్యప్ప సుధాకర్ ఎం శ్రీకాంత్ కే రమణ ఎం వెంకటరమణ బాలాజీ పెయింట్ షాప్ వెంకటరమణ సభ్యులందరూ కూడా పాల్గొనడం జరిగినదిఈకార్యక్రమాన్నిమారజక సభ్యు లందరూ జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో మదిరాళ్ల మల్లికార్జున శ్రీ సాయిబాబా రజక సేవా సంఘం అధ్యక్షులువ్యవస్థాపకఅధ్యక్షులు ఏపీ రజక జనసేవ సంఘం జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 2025కు ఔరంగాబాద్‌లో భారత్ గౌరవ్ అవార్డు దక్కించుకున్న సయ్యద్ మెహతాజ్ బేగం




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణానికి చెందిన తెలుగు దేశం పార్టీ మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగంమహారాష్ట్ర ఔరంగాబాద్ లోని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 10న మహా రాష్ట్రంలోని ఔరంగాబాద్ నగరంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక భారత గౌరవ్ అవార్డ్ 2025 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైల్వే కోడూరుకి చెందిన సయ్యద్ మెహతాజ్ బేగం భారత్ గౌరవ్ అవార్డు అందుకుని ప్రత్యేక గుర్తింపును పొందారు.అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ప్రాంతానికి చెందిన మెహతాజ్ బేగం గత కొంతకాలంగా సామాజిక న్యాయం, మహిళా సాధికారత, మానవ హక్కుల రక్షణ, బాధితుల పట్ల న్యాయం, అవగాహన కార్యక్రమాల్లో విశేష సేవలను అందిస్తూ ముందంజలో నిలుస్తున్నారు. ఆమె సేవా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు దక్కించుకోవడంతో పాటు అనేక కుటుంబాలకు ఆశాకిరణం అయ్యాయి.ఈ సేవలను పరిగణనలోకి తీసుకుని, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం ఆర్ అన్సారీ స్వయంగా ఆమెకు అవార్డు అందజేశారు. దేశ నలుమూలల నుండి ప్రతిభావంతులు, సేవాభావం కలిగిన వ్యక్తులు పాల్గొన్న ఈ అవార్డు కార్యక్రమంలో మెహతాజ్‌బేగం పేరు వినిపించడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ప్రత్యేకంగా గుర్తింపుని తెచ్చిపెట్టిందని స్నేహభావం కలిగిన వారుఅభిప్రాయపడుతున్నారు.అవార్డు స్వీకరించిన అనంతరం తనను ఈ పురస్కారానికి నామినేట్ చేసిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్‌కి సయ్యద్ మెహతాజ్ బేగం కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవ పట్ల తన కట్టుబాటును మరింత బలోపేతం చేస్తూ భవిష్యత్తులో మహిళల భద్రత, విద్య, హక్కుల పరిరక్షణ, అణగారిన వర్గాల అభ్యున్నతికి మరింతశ్రమిస్తాననిఆమెతెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగానికి వరల్డ్ హ్యూమన్ రైట్స్‌కౌన్సిల్ రాష్ట్రాధ్యక్షురాలిగా సేవలు అందిస్తున్న మెహతాజ్ బేగం ఈ సాధన, రైల్వే కోడూరు, అన్నమయ్యజిల్లాకుగర్వకారణమై నిలిచింది. స్థానిక ప్రజలు,సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాలు ఆమె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలి

భాకరాపేటలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు




**సిద్ధవటం,మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో గురువారం ఉదయం రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు మొదలయ్యాయి రాయచోటి మాకొద్దు కడప మాకు ముద్దు అంటూ రిలే నిరాహార దీక్ష వేదిక వద్ద నినాదాలు చేశారు రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు కొత్తమద్ది వెంకటసుబ్బయ్య (కేవీ) కాడే శ్రీనివాసులు నాయుడు, కాడే చెంచయ్య నాయుడు, ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, సుబ్బరామిరెడ్డి , ఏకుల రాజేశ్వర్ రెడ్డి, , సామర్ల సిద్ధయ్య, బాలినేని సుబ్బరాయుడు, కాడే రెడ్డయ్య నాయుడు, ఓబుల్ రెడ్డి రెండవ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వ్యక్తులు వారు మాట్లాడుతూ ఒకప్పుడు సిద్ధవటం మండలం జిల్లా కేంద్రంగా ఉన్నదని ఈ సిద్ధవటంలో ఉన్న జిల్లా కేంద్రాన్ని కడపకు తరలించడం జరిగింది అప్పటినుండి సిద్ధవటం మండలానికి కడపకు అవినాభావ సంబంధాలు ఉండేవి ఇప్పటివరకు సిద్ధవటం మండలం కడప జిల్లాలోనే ఉండేది ఇటీవల సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడానికి గత నెలలో గెజట్ నోటిఫికేషన్ రావడంతో మా మండలం నుండి అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళ్లాలంటే మాకు దాదాపు 100 కిలోమీటర్లు ఉంటుందని కావున రాయచోటికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడతామని మా సిద్ధవటం ఒంటమిట్ట మండలాలను కడప జిల్లాలోని ఉంచాలని వారు తెలిపారు అలాగే ఆంధ్ర భద్రాచలంగా పిలవబడే ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి కళ్యాణం ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరుగుతాయిని ఎప్పటినుండో ఈ రెండు మండలాలు కడప జిల్లాలో ఉండేటివి అని వారు తెలిపారు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు, వారు మాట్లాడుతూ సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలని వారు తెలిపారు రాష్ట్ర





డైరెక్టర్ డాక్టర్ నాగూరి వీరభద్రుడు మాట్లాడుతూ సిద్ధవటం మండలానికి ఎంతో చరిత్ర కలిగిన మండలమని సిద్ధవటం కోట ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రాలు సిద్ధవటంలో ఉన్నావని అలాగే ఒంటిమిట్టశ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం ఎంతో పవిత్రతకలిగిన దేవస్థానం ఒంటిమిట్ట మండలంలో ఉందని ఈ రెండు మండలాలను గతంలో మాదిరిగా కడప రెవిన్యూ డివిజన్లో ఉంచాలని వారు తెలియజేశారు భాకరాపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్ధవటంజడ్పిటిసిశ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాజగోపాల్,శ్రీసాయిహైస్కూల్‌కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్య , ఒంటిమిట్ట రమణ, నలంద హైస్కూల్ కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్య, టిడిపి లీడర్ గంజి సుబ్బరాయుడు, మండల స్థానిక నాయకులు, వందలాది మంది పాల్గొన్నారు.

# హార్సిలీహిల్స్‌లో బంగారం సినిమా షూటింగ్ సందడి

– ప్రత్యేక ఆకర్షణగా హీరో ఎస్.హెచ్.ఏ చరణ్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఖుషి ఫిలిమ్స్ బ్యానరుపై డి.సుధాకర్ (పూరి) దర్శకత్వంలో రూపొందుతున్న బంగారం సినిమా షూటింగ్ ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు సందడి వాతావరణంలో జరుగుతోంది. సినిమాకి డాక్టర్ రమేష్ పుటక (పి.హెచ్.డి) దర్శకత్వం,ఆర్.ఆర్ ధ్రువన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.యస్.హెచ్ ఎ చరణ్,సంకీర్తన,యువ గౌడ్లు హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు.ముఖ్యంగా ఇందులో మంచి ప్రేమ, కుటుంబకథాచిత్రంగాబంగారం రూపుదిద్దుకుంటోందన్నారు.అనంతరం చిత్ర బృందం మాట్లాడుతూ బంగారం సినిమా అన్నివర్గాలను ఆకట్టుకునే విధంగా రూపొందిస్తున్నామన్నారు.స్థానికంగా ఉన్న కొన్ని ప్రాంతాలలో, హార్సిలీహిల్స్ సినిమా షూటింగ్ చేస్తామన్నారు.కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వెన్నముద్దలమహేంద్ర,ఎస్.మధుకర్‌రెడ్డి,ఎగ్జిక్యూటివ్‌మేనేజర్ భీమేష్,టి.బాలకృష్ణారెడ్డి,జెమినీ కాంత్,టి.విశ్వనాథరెడ్డి,డిజైనర్ సుమతిరెడ్డి పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

– అధ్యక్షుడిగా మధుసూదన్,కార్యదర్శిగా చంద్రశేఖర్ నాయుడు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం,తిరుపతి రోడ్డు వివేకానంద నగర్ నందు బుధవారం సాయంత్రం వివేకానంద నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యవర్గ సమావేశంలో సభ్యులందరూ కలసి అధ్యక్షుడిగా బి.మధు సూదన్, కార్యదర్శిగాజె.చంద్రశేఖర్ నాయుడు,ట్రెజరరుగా సి.శ్రీనివాసులు జాయింట్ సెక్రటరీగా జి.గురుస్వామి కార్యవర్గ సభ్యులుగా వి.సుబ్బరాజు, సి.చౌడప్ప, జి.షామీర్ బాషా,ఎం.కళ్యాణ్, ఏ.సాంబశివ, సి.సునీల్,ఏ.పురుషోత్తం రెడ్డి,సి.పతంజలి శాస్త్రి,జి.శివమ్మ,బి.చక్రధర్, సివారధి రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతనంగా ఎన్ను కున్న కార్యవర్గ సభ్యులకు వివేకానంద నగర్ అసోసియేషన్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కార్యవర్గం మాట్లాడుతూ వివేకానంద నగర్ ప్రాంతానికి సంబంధించి ఎప్పుడు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కార్యవర్గ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అటు అధికారులను,ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని మన ప్రాంత అభివృద్ధికికృషి చేస్తామనివారుసభ్యులకుహామీ ఇచ్చారు.అనంతరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ క్యాంపులో పాల్గొన్న శ్రీజ్ఞానాంబిక కళాశాల విద్యార్థులు

– అభినందించిన కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** నాలుగవ రోజు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనిట్–1 స్పెషల్ క్యాంపులో నాల్గవ రోజైన గురువారం పాల్గొన్నారు.అందులో భాగంగా కొండామర్రిపల్లి గ్రామంలో స్త్రీ,శిశు అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.అలాగే గ్రామంలో ఇందులో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.దేవేంద్రనాయక్,ఫిజికల్ డైరెక్టర్ శరత్‌కుమార్ నాయక్,పంచాయతీ కార్యదర్శి,అంగన్‌వాడీ టీచర్ మరియు ఏఎన్ఎం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సేవా కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సామాజిక స్పృహను పెంపొందించుకోవాలన్నారు.ఎన్ఎస్ఎస్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు.

# చిన్న ఓరంపాడులో స్వీట్ బేకరీ పునఃప్రారంభోత్సవానికి ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్ వద్ద ఉన్న కావుటూరు గజేంద్రనాయుడు కాంప్లెక్స్‌లో కుప్పం నియోజకవర్గానికి చెందిన లోకేష్ కుమార్ స్వీట్ బేకరీ పునఃప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై బేకరీని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందాలంటే ఇలాంటి చిన్న, మధ్య తరహా వ్యాపారాలు ముందుకు రావడం ఎంతో ముఖ్యం. వ్యాపార అభివృద్ధితో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.



# దివగొట్టి వీడు, చాకిబండ గ్రామపంచాయతీలను పరిశీలించిన ఎంపీడీవో ఏ ఆదినారాయణ

**చిన్నమండెం ,మేజర్ న్యూస్ :** చిన్నమండెం మండలంలోని దిగువగొట్టి వీడు చాకిబండ గ్రామపంచాయతీలో గురువారం మండల ఎంపీడీవో ఏ ఆదినారాయణ గ్రామాల పరిశుభ్రతలను పరిశీలించారు అనంతరం సచివాలయ ఉద్యోగులువాళ్ళపనితీరురికార్డులుపరిశీలించిపనిచేయు విధానాన్ని పరిశీలించి గ్రామాల్లో చెత్త డోర్‌టుడోర్‌సేకరణ విజిట్ చేసినట్లు సచివాలయా అధికారులు తెలిపారుకార్యక్రమంలోఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు సచివాలయ ఉద్యోగులుగ్రామనాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.



# వైసీపీ యూత్ సెక్రెటరీ దమ్ము రఘు ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు పీకివేత

ఆనోందోస్సాహాలతో స్థానిక ప్రజలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు గ్రామపంచాయతీలో రోడ్లకు ఇరువైపులా చెట్లు తొలగిస్తున్న ఎంపిటీసీ రాజా, వైఎస్సార్సీపి జిల్లా యూత్ సెక్రెటరీ దమ్ము రఘు గ్రామస్తుల ప్రోద్బలంతో రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లను పీకివేస్తూ, ప్రజలకు, వాహనాలకు పాదాచారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఎంపి టీసీ రాజా సహాకారంతో యూత్ సెక్రటరీ దమ్ము రఘు గ్రామస్తులు దారికి అడ్డంగా ఉన్న చెట్లను ట్రాక్టర్ దౌజర్ సహాయంతో దారిని శుభ్రం చేసారు.అదే విధంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రతి మండలంలో ఒక గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీల సమన్వయంతో ప్రజలకు ఇక్కట్లకు తావివ్వకుండా చేయగలరని ఇదే కోవలో ఈ విధంగా దారి పొడవునా వాహనాలకు పాదాచారులకు స్కూల్ విద్యార్థులకు ఆటంకం లేకుండా పంచాయతీ అధికారుల సహకారంతో శుభ్రం చేయాలని వైఎస్సార్ సిపి యూత్ సెక్రటరీ దమ్ము రఘు తెలిపారు. ఈ విధంగా చెట్లు ఉన్నందువల్ల బైకులు వాహనాలు కూడా ప్రమాదాలు తరుచుగా జరుగుతున్నాయి. ప్రమాదాలను అరికట్టాలని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని దమ్ము రఘు కోరారు. ఈ కార్యక్రమంలో వెయ్యల సుబ్బయ్య





డబ్బు నాగేంద్ర సుబ్బరాయుడు దమ్ము సురేంద్ర మందపాటి చందు ఆకాష్ మద్దిరాల తేజ మొగిలి టాగూర్‌లోకేష్‌కొప్పులరవిమందపాటి సుబ్రహ్మణ్యం మద్దు సుబ్బరాయుడు మద్దు పార్ధో గోగడి హరి బాబు దమ్ము శివకుమార్ ఉదయగిరి హరికృష్ణ పేయల వెంకటరమణ పేయల రఘుకుమార్ లతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాను యధాతథంగా కొనసాగించాలి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా విభజనపై పునరాలోచించి యథాతథంగా కొనసాగించా లని వైఎస్‌ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాను యథాతథంగా కొనసాగించాలని కోరుతూ ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు.ఆ లేఖ ప్రతిని ఆయన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలిసి అందచేశారు. అనంతరం మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్‌ఆర్ సీపీ ఎన్నికల హామీ మేరకు ఒక పార్లమెంట్ నియోజక వర్గాన్ని ఒక జిల్లాగా చేయడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా 2022 ఏప్రిల్ 4న అధికారికంగా ఏర్పడిందన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వము జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా, పాత చిత్తూరు మరియు వైఎస్‌ఆర్ జిల్లాల నుండి ఈ కొత్త జిల్లాను ప్రకటించిందన్నారు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించడానికి ఆ ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని, అప్పటి ముఖ్య కార్యదర్శి నీలం సాహ్ని, అప్పటి డీజీపీ గౌతమ్‌సవాంగ్, కృష్ణబాబు, విజయ్‌కుమార్ తదితరులు కమిటీలకు అధ్యక్షత వహించి, అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి, ఎక్కడైతే 13 కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడానికి అవసరమైనటు వంటి పరిశీలన చర్యలు చేపట్టి ఏ ప్రాంతంలో మహనీయుల వ్యక్తులను గుర్తించి శ్రీ సత్యసాయి, అన్నమయ్య, బాలాజీ, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు ,ఎన్ టి ఆర్ వంటి మహానుభావుల పేర్లతో జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగానే కమిటీ సిఫారసు మేరకు అన్ని రంగాలలో వెనుకబడి ఉండి, అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉండి, అభివృద్ధి చెందవలసిన ప్రాంతమైన రాయచోటిని అన్నమయ్యజిల్లా కేంద్రంగా చేయడం ఎంతో సంతోషాన్ని, మనో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. జిల్లా అభివృద్ధిపై తాము ఏదైతే తాము కలలు కన్నామో ఆదిలోనే ఆటంకం కలగడంచాలా బాధగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు కొత్త జిల్లాల ఏర్పాటుకు గెజిట్ ఇచ్చారన్నారు. ఇందులో 60 శాతం భూభాగాన్ని ఇంకో జిల్లాకు ఇచ్చి కేవలం 40 శాతం భూభాగం ఉండేలా చేసి, రాష్ట్రంలోనే అతి చిన్న జిల్లాగా చేసి, జిల్లా కేంద్రాన్ని ఒక కార్నర్ గా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాయచోటిలక్కిరెడ్డిపల్లె ప్రాంతాలు దశాబ్దాలుగా తీవ్రమైన కరువుతో బాధపడుతున్న ప్రాంతాలని, రాయచోటి జిల్లా కేంద్రంగా ప్రకటించబడిన తరువాత కొంత అభివృద్ధి జరుగు తోందన్నారు. ప్రజల్లో కూడా భవిష్యత్తులో అభివృద్ధి జరుగుతుందనే ఆశ ఏర్పడిందన్నారు.

**విభజన ప్రతిపాదన రాయచోటి ప్రజలకు పెద్దదెబ్బ :** ఇలాంటి సమయంలో జిల్లాను విభజించే ప్రతిపాదన రావడం రాయచోటి ప్రాంత ప్రజలకు భారీ షాక్‌లాంటిదన్నారు. రాయచోటి ప్రాంత ప్రజలు ఆర్‌డిఓ కార్యాలయానికి వెళ్లాలంటే కడప కు వెళ్లాలి..డి ఎస్ పి కార్యాలయానికి వెళ్లాలంటే పులివెందుల కు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని, వాటితో పాటు ఇక్కడ జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**మూడేళ్లకే జిల్లా కేంద్రాన్ని ఎందుకంత హడావుడిగా విభజించారు :** జిల్లా కేంద్రాన్ని ఎందుకు మూడేళ్లకే విభజించాల్సి వచ్చిందని, ఎందుకంత హడావుడిగా ఒక నెలలోనే అన్నమయ్య జిల్లాను చీల్చి ,ఒక కార్నర్ గా చేశారన్నారు. కలెక్టరేట్ నిర్మాణానికి రూ 100 కోట్ల నిధులను గత జగన్ ప్రభుత్వంలో మంజూరు చేయించి, టెండర్ పక్రియ ను కూడా తాము పూర్తి చేయించామని, ఇంకా ఈ నిర్మాణ పనులు కూడా మొదలుపెట్టలేదన్నారు. అప్పుడు అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పుడు 75 వ స్వాతంత్ర్య వేడుకలును రాష్ట్రంలో ఏ జిల్లాకు తక్కువగా కాకుండా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించామని ఆయన గుర్తుచేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేశామన్నారు.కలెక్టర్ బంగ్లా నిర్మాణ పనులు కూడా ఇప్పటికి పూర్తవుతున్నాయన్నారు. ఇక్కడ కలెక్టరేట్ కు 100 ఎకరాలు, యూనివర్సిటీ కి 100 ఎకరాలు, శిల్పారామం, నగర వనం, ఎం ఐ జి లే అవుట్ కు భూములను సేకరింప చేశామన్నారు. వేలాది మందికిఇళ్లకు

- జిల్లా ఏర్పడిన మూడేళ్ళ లోనే విభజించి అతి చిన్న జిల్లాగా చేయడం అన్యాయం
- జిల్లా విభజనపై పునరాలోచించాలని సీఎంకు లేఖ రాసిన వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి
- కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు లేఖ ప్రతిని అందజేసిన శ్రీకాంత్ రెడ్డి

స్థలాలలను అందించేందుకు ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఖర్చు కాకుండా స్థలాలను అందచేసామన్నారు.

**జిల్లా ఏర్పాటు ఒక్కరోజు పని కాదు :** 1808లో రాయలసీమ ఏర్పాటు తరువాత కడప, బళ్లారి జిల్లాలు ఏర్పడ్డాయన్నారు. 1858లో అనంతపురం, కర్నూలు జిల్లాలు ఏర్పడ్డా యని,1911లో చిత్తూరు జిల్లా ఏర్పాటు అయిందన్నారు. 111 సంవత్సరాల తరువాత 2022లో తిరుపతి, నంద్యాల, సత్యసాయి, రాయచోటి జిల్లాలు నూతనంగా ఏర్పడ్డాయన్నారు. అప్పుడు రాయచోటి ప్రజల సంకల్పం నెరవేరిందని,ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మనసు ఉప్పొంగిందన్నారు. రాయచోటి వంటి అభివృద్ధి చెందని ప్రాంతానికి సరైన మౌలిక వసతులు ఏర్పడటానికి కనీసం కొంత కాలం అవసరం ఉన్న పరిస్థితుల్లో మళ్లీ విభజన చేయడం ఈ ప్రాంత అభివృద్ధిని మరింత వెనక్కు నెడుతుందన్నారు. ఇరవై ,ముప్పై ఏళ్ళైనా ఈ జిల్లా కేంద్రాన్ని కొనసాగించి ఉంటే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందేదన్నారు. మూడేళ్లకే






జిల్లాను చీల్చి,అతి చిన్న జిల్లాగా చేసారన్నారు. ప్రజల మనోభావాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కలెక్టర్ ద్వారా వినతి పత్రం సమర్పించామన్నారు. ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారన్నారు . **అన్నమయ్య జిల్లా సమగ్రతను కాపాడండి :** అన్న మయ్య జిల్లాను విభజించకుండా యథాతథంగా కొనసాగించాలని, ముఖ్యంగా రాయచోటి ప్రాంత అభివృద్ధి,కరువు నిర్మూలన, సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల కోసం జిల్లా సమగ్రతను కాపాడాలని ఆయన కోరారు.అభివృద్ధిలో ఏప్రాంతానికి తీసిపోని విధంగా ఇక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలని, ఆ ఆశలను వమ్ము కానీయకుండా, జనగణన కార్యక్రమం, నియోజక వర్గాల పునర్విభజన జరిగిన తరువాత జిల్లాల విభజన జరగాలని, అంతవరకు ఆగాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.అన్నమయ్యజిల్లానుయథాతథంగా కొనసాగించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్‌ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, పట్టణ కన్వీనర్ నవాజ్ ,గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, కౌన్సిలర్లు షబ్బీర్, అన్నా సలీం, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, మాజీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుక్కా అంజనప్ప, సగినాల శివ శంకర్,నాయకులు జూలూ,కనపర్తి చెన్నారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు పూలుకుంట జనార్దన్ రెడ్డి, కొత్తపల్లె దేవేంద్రరెడ్డి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలతో సమస్యలకు పరిష్కారం

▪ భూ సమస్యలకు మంచి పరిష్కార మార్గం చూపుతాం ▪ టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ :** గ్రామసభలతో గ్రామపంచాయతీలలో సమస్యల పరిష్కారానికి మార్గం చూపి గ్రామ సమగ్రాభివృద్ధి కి మాటలు వేద్దామని,గత వైకాపా ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని,నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 80 శాతం భూ సమస్యలే ఉన్నాయని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు.గురువారం నాడు రాజంపేట మండలం వరదయ్య గారి పల్లె గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన గ్రామసభలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన గ్రామసభకు తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథిగా హాజరై వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందని,కావున కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి గ్రామసభలు నిర్వహిస్తున్నామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియ





జేశారు.అదేవిధంగా గ్రామ సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని,గ్రామ పంచాయతీ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని చమర్తి తెలియ జేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సంక్షేమానికి,రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అభివృద్ధికిపాటుపడుతున్నారని చమర్తి తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయిఅధికారులు తెలుగుదేశంపార్టీ ముఖ్య నాయకుడు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అట్టహాసంగా వాటర్షెడ్ మహోత్సవ కార్యక్రమం

### జల వనరులను రైతులు సమర్థవంతంగా వినియోగించుకోవాలి

### వాటర్షెడ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్ రెడ్డి

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని డ్వాక్రా ఆఫీసు నందు భారత ప్రభుత్వ భూసంపత్తుల శాఖ, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పకృతి సంరక్షణ కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అటాహసం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక రెడ్డి మాట్లాడుతూ వాటర్షెడ్ డెవలప్మెంట్ కాంపొనెంట్ డబ్ల్యూ డిసిపిఎంకెఎస్ వై 2.0లో భాగంగా ప్రారంభించబడిందని, దేశంలోనే గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత మట్టిపడు, వర్ష నిర్భరవ్యవసాయం వంటి సమస్యలకు స్థిరమైన పరిష్కారాలను అందించడమే ముఖ్య ధ్యేయమని అన్నారు. అలాగే వాటర్ షెడ్ అంటే సహజంగా వర్షపు నీరు చేరే ప్రాంతమని అలాంటి ప్రాంతాలలో నీటిని నిలువ చేసుకొని నేలను కాపాడుకుని వనరులను సమర్ధంగా వినియోగించడం అని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నీటి నిల్వ నిర్మాణాలను మెరుగు పరి చేందుకు వాటర్షెడ్ జాతీయ మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్షెడ్ చైర్మన్, వాటర్ షెడ్ మెంబర్స్, రైతులు డబ్ల్యూ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ అవార్డు అందుకున్న సయ్యద్ జుల్ఫీకర్

**నందలూరు మేజర్ న్యూస్:** మహారాష్ట్ర,ఔరంగాబాద్ హజ్ హౌస్ నందు 77వ ప్రపంచ మానవ హక్కుల మండలి వార్షికోత్స వము డిసెంబర్ 10న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభను కనబరచిన కార్యవర్గ సభ్యులకు ఉత్తమ అవార్డులు మెమొంటోలను మెడల్ ను అంద జేశారు ఇందులో భాగంగా డబ్ల్యు హెచ్ ఆర్ సి ఆంధ్ర ప్రదేశ్ ఆర్గనైజేషన్ కార్యదర్శి సయ్యద్ జుల్ఫికర్ కు ఫ్రైడ్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ అవార్డు మెమెంటు సర్టిఫికెట్, మెడల్ తో విశ్వ మానవ అధికార సంస్థ దేశ స్థాపకులు అధ్యక్షులు అన్సారి సత్కరించారు.దేశంనుండి ప్రపంచ మానవ హక్కుల మండలి అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అండ్ సోషల్ జస్టిస్ సౌత్ ఇండియా కార్యాలయం ప్రారంభం





**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు అన్నమయ్య జిల్లాలోఅంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రైల్వే కోడూరు మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ అధ్యక్షతన మానవ హక్కుల అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సౌత్ ఇండియా ప్రెసిడెంట్ షేక్ జుబైర్ మాట్లాడుతూ పౌరులందరూ భారత రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులకు అనుగుణంగా మసులుకోవాలనీ పిలుపునిచ్చారు. అలాగే నేర రహిత భారతదేశాన్ని నిర్మిద్దామని ఆహ్వానించారు. మహిళలను గౌరవించమని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మహిళా విభాగం కే సౌందర్య , అన్నమయ్య జిల్లా మీడియా ఇంచార్జ్ మరియు నియోజకవర్గ ఇన్చార్జి బైసాని కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ ,అన్నమయ్య జిల్లా సెక్రెటరీ శివ ,రైల్వే కోడూరు మండల జనరల్ సెక్రెటరీ అల్లావుద్దీన్ ,మరియు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# సంక్షోభంలో ఉన్న బొప్పాయి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం డిమాండ్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం ఐదు మండలాల్లో వేల ఎకరాల్లో రైతులు బొప్పాయి సాగు చేస్తూ ఉన్నారు. ఈ సంవత్సరం తైవాన్ రెడ్ లేడీ విత్తనాలు కొరత తీవ్రంగా రైతులు వేధిస్తోంది. నకిలీ నారుతో వ్యాపారులు మోసాలకు సిద్ధమయ్యారని రైతులు తెలుపుతున్నారు. బొప్పాయి మొలక ఒకటి 30 రూపాయలకి విక్రయిస్తున్నారు. అనుమతి లేని నర్సరీలని సిజ్ చేయాలి ఇలాంటి భయాందోళన మధ్య భారీగా తగ్గనున్న బొప్పాయి సాగు బొప్పాయి వ్యాపారులు ధళ్లారులు బొప్పాయి రైతులను మోసం చేయడానికి ఇక్కడ నుంచి ప్రారంభించి మాఫియా ఈ సంవత్సరంఒక అడుగు ముందుకేసి ఏకంగా బొప్పాయి పిలకలు దగ్గర పేచి పెట్టింది ఈ మాఫియాని సంబంధించిన అధికారులు అడ్డుకోకపోతే బొప్పాయి రైతులను కలుపుకొని రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నర్సరీ దగ్గర ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఎం జయరామయ్య వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి తెలియజేశారు.

# జిల్లాలో రబీ సీజనుకు సరిపడా యూరియా నిల్వలు

కృత్రిమంగా యూరియా కొరతను సృష్టిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో రవి సీజన్ కు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, కృత్రిమంగా యూరియా కొరతను సృష్టిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీ 2025-26 కు గాను, అన్ని పంటలకు అవసరమైన 18071 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువు పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. 01.10.2025 నాటికి 4119 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభనిల్వలు అందుబాటులో ఉన్నాయని, 01.10.2025 నుండి 31.12.2025 వరకు అన్నమయ్య జిల్లాకి మొత్తం 6124 మెట్రిక్ టన్నుల అవసరం కాగా, ఇప్పటికే 6250 మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ డిసెంబర్ ఆఖరికి ఇంకనూ 1546 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానుందన్నారు. 01.10.2025 నుండి 10.12.2025 వరకు రాష్ట్రంలో మొత్తం4949మెట్రిక్టన్నులయూరియావిక్రయాలుజరిగాయని, 11.12.2025 నాటి నుండి రాబోయే 21 రోజులకు గాను 1546 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా , ప్రస్తుతం 4163 మెట్రిక్ టన్నుల యూరియా ను కో ఆపరేటివ్ సొసైటీలలో, ఆర్.ఎస్.కె లలో, మార్క్ ఫెడ్ గోదాములలో, రిటైల్/హోల్ సేల్, మరియు కంపెనీ గోదాములలో ఎరువును రైతాంగానికి అందుబాటులో ఉందనన్నారు,జిల్లా లో ఇప్పటివరకు ఎటువంటి ఎరువుల కొరత లేదని, దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాలు ఉత్పత్తి చేస్తున్నా అన్నారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం విదేశాలనుండి కూడా యూరియా దిగుమతులు చేపడుతుందన్నారు. అందువల్ల రాబోయే పంట కాలం లో యూరియా కు ఎటువంటి కొరత రాదని రైతులకు సూచించారు. నూతనంగా సాంకేతికంగాఅభివృద్ధి పరచిన నానో యూరియా , నానో డి.ఎ.పి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఇవి సాంప్రదాయ ఎరువులకు నూరు శాతం ప్రత్యామ్నాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తున్నాయన్నారు. ఎరువులను కొనుగోలు చేయునప్పుడు బస్తా పై ముద్రించిన ఎం. ఆర్. పి ధరలను చూసుకుని, దాని ప్రకారము పైకము చెల్లించి, తప్పనిసరిగాడీలరునుండి రసీదు ఉండాలని రైతులకు సూచించారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా , ఎరువులను మళ్లింపుచేసిన, ఎంఆర్పి ధరలకంటేఎరువులను అధిక ధరలకు విక్రయించిన ఎడల,వారి యొక్క లైసెన్స్లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి

- కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ నాయకుల విజ్ఞప్తి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** గ్రీవెన్స్ మరియు పీజీఆర్ఎస్ నందు ప్రజలు నుండి వచ్చే అర్జీలను బాధ్యతగా ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు పరిష్క రించాలని కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ (సీఎంపి) కోరుతోంది. ఇందులో భాగంగా అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ అన్నమయ్య జిల్లా జిల్లా కన్వీనర్ పోరెడ్డి రమణారెడ్డి గురువారం మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రీవెన్స్పీజీఆర్ఎస్లో ప్రజలు ఇచ్చే అర్జీలను బాధ్యతయుతంగా ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు పరిష్కరించాలని కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ (సీఎంపి)గా విజ్ఞప్తి చేస్తున్నామన్నా. అలాగే గతంలో స్పందన కార్యక్రమంపైన ఒక నమ్మకంఉండేదని,అందులో ఇచ్చిన వినతి పత్రంపైనఅధికారులు విచారించి చర్యలు తీసుకొని న్యాయం జరిగేదన్నారు. ప్రస్తుతం పిజిఆర్ఎస్ పెట్టుకున్న అర్జీలు కార్యాలయాలకు పరిమితమతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన ప్రజల బాధలు తీరడం లేదు. కావున అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. గతంలోను ప్రజలు ఇచ్చిన అర్జీలపై అధికారుల నిర్లక్ష్య వైఖరిపైన సబ్ కలెక్టరుకి ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలను అధికంగా ఉన్నాయని,వాటిని రెవెన్యూ అధికారులు ప్రత్యేక డ్రైవ్ ద్వారా సత్వరం పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. తరచూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటు అర్జీలు పరిష్కరించని అధికారుల వైఖరిపై చర్యలు తీసుకోవాలన్నారు. పేదలు,గ్రామీణ రైతుల పట్ల రెవెన్యూ అధికారులు సహృదయంతో స్పందిచాలన్నారు. భూ సమస్యలను యుద్ధ ప్రాతిపతికిన పరిష్కారం చేసేలా ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తాము గతంలోను రెవిన్యూ సమస్యలపై



2018లో రైతుల పక్షాన నిలబడి ప్రజలను కూడగట్టుకుని రెవెన్యూ అధికారులకు లంచం కోసం బిక్షాటనకార్యక్రమం చేశా మన్నారు. అలాగే హంద్రీ-నీవాకాలువ ప్రాజెక్టు నిర్మాణం పనులు ప్రాథమిక దశలో ఉన్నాయని,కాలువలో నీరు వస్తున్న వాడుకోలేని పరిస్థితి నెలకొందని ముఖ్యంగా పశ్చిమ మండలాల్లో అసంపూర్తిగా ఆగిపోయిన ప్రాజెక్టు పనులను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తరచూ ఓవైపు కరువు,మరోవైపు అకాల వర్షాలు,వర్షభావ పరిస్థితులపై నిత్యం రైతుల కష్టాలు చెవిచూస్తున్నారని,ఈ నేపథ్యంలో సాగునీటిని కాలువల ద్వారా చెరువులను నింపితే ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# ఒంటిమిట్ట సిద్దపట్టం మండలాలను కడపలోనే కొనసాగించాలి

- ఒంటిమిట్టలో ఆరవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

- తెలుగుదేశం పార్టీ నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ



**ఒంటిమిట్ట,మేజర్న్యూస్ :** సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లా రాయచోటిలో చేర్చడం బాధాకరమని సిద్దటం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు కోటపాడు సుబ్బమ్మ. మహిళా అధ్యక్షురాలు కమల్ బి అన్నారు. సిద్ధవటం నుండి రాయచోటికి వెళ్లాలంటే 100 కిలోమీటర్ల పైగా ప్రయాణం చేయాలి అదే కడప అయితే 25 కిలోమీటర్లు మాత్రమే వస్తుంది. ఒంటిమిట్ట సిద్దపట్టం ప్రజలు కలెక్టర్ ఆఫీస్ కు పోవాలంటే టైం ప్రకారం బస్సులు దొరకవు ఇక్కడ నుండి రాయచోటికి వెళ్లేసరికి ఆఫీసులు కూడా మూతపడతాయి వికలాంగులకు. వృద్ధులకు మహిళలకు చాలా క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి తెలుగుదేశం పార్టీ అధినేత సీఎం. చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట సిద్ధపటం మండలాలను దృష్టిలో ప్రజల సౌకర్యార్థము ఈ రెండు మండలాలను కడప లోనే ఉంచాలని. కాకపోతే రాజంపేట జిల్లా కేంద్రంగా చేసిన మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. సిద్ధపటం మండలాల గురించి ఆలోచించాలన్నారు.

# నేడు చప్పిడి సోదరుల ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం





**సుండుపల్లి మేజర్న్యూస్ :** రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు టిడిపి మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీ రామదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారి సహకారంతో ఈనెల 12 తేదీన శుక్రవారం సుండుపల్లి మండలం శారదా స్కూల్ రోడ్ చప్పిడి రమేష్ నాయుడు ఆఫీస్ దగ్గర ఉదయం 10 గంటలనుండి మధ్యా హ్నం 3 గంటల వరకు ఘనంగా మెగా ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. అనంతరం చప్పిడి సోదరులు తెలియజేస్తూ వైద్య శిబిరానికి వచ్చు వ్యక్తులు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు,ఫోన్ నెంబరు, తప్పనిసరిగా తీసుకొని రావలెనని అలాగే దాదాపు 23 జబ్బులకు ఉచిత వైద్యం సంబంధిత డాక్టర్ల ద్వారా అందించబడుతుందని అలాగే ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా అర్హులైన వారికి ఉచిత వైద్యము మరియు ఉచిత ఆపరేషన్లు చేపడతారని ఈ ఆపరేషన్లు ఆధునిక పద్ధతి ద్వారా కోత కుట్టు లేకుండా లేజర్ మరియు ల్యాపరో స్కోపి పద్ధతి ద్వారా ఉచిత ఆపరేషన్లు శ్రీ రామదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా చేయబడతాయని చప్పడి సోదరులు ప్రకటనలో తెలిపారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా చలికి గజగజ వణుకుతున్న ప్రజలు

**రైల్వేకోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం పరిసర ప్రాంతాలలో గురువారం ఉదయం నుండి దట్టమైన పొగమంచు విపరీతంకారణంగాకమ్ముకుంది. దీనితోచలితీవ్రత బాగా పెరిగింది. గ్రామా ల్లోని ప్రజలు చలిమంటలు వేసుకుని చలికాచుకుంటున్నారు. అయిన పట్టణ ప్రాంతాలలోఈదృశ్యాలుఅరుదుగా కనిపిస్తున్నాయి. చలితీవ్రతఎక్కువగా ఉన్న ప్పుడుపల్లెల్లోపిల్లలు, పెద్దలుచలిమంటలవద్ద చేరిచలికాచుకోవడంసర్వ సా ధారణంఅనుకోవచ్చుకానీచలీ తీవ్రతఎక్కువగాఉంది. పల్లెల్లోని విద్యార్థునీ విద్యార్థులుచలినిజీర్ణించుకోలేకఅతికష్టంమీదస్కూల్,కళాశాలలకుపోవలసి వస్తుందనికొంతమందిఅంటున్నారు. ఏదిఏమైనప్పటికీచలిని తట్టుకోవల్సిందే.



# జనవరి నెలాఖరుకు వాటర్ షెడ్ పనులు పూర్తిచేయాలి

### - వాటర్ షెడ్ ఛైర్మన్ శివయ్య సూచనలు




**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** మండలంలోని కలిచెర్ల వాటర్ షెడ్ ప్రాజెక్టు యందలి సి.గొల్లపల్లి మైక్రో యందు వాటర్ షెడ్ మహోత్సవం గురువారం ఘనంగా జరుపబడింది. ఈ సందర్భంగా వాటర్ షెడ్ యందు జరిగిన పనులను జాతికి అంకితం చేస్తూ,ఈ మిగిలిన పనులు జనవరి నెల ఆఖరుకు పూర్తి చెయ్యాలని అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా వాటర్ షెడ్ ఛైర్మన్ శివయ్య మాట్లాడుతూ వాటర్ షెడ్ పనులు వేగవంతంగా చేయడం జరిగిందని, సకాలంలో వీటిని పూర్తిచేయాలన్నారు. ఈ మహోత్సవంలో గ్రామప్రజలు,కూటమి నాయకులు,వాటర్ షెడ్ సిబ్బంది హాజరయ్యారు.



# అంగరంగ వైభవంగా ప్రారంభమైన గీతాంజలి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం గీతాంజలి విద్య సంస్థల అధినేత సంభావు వెంకటరమణ కుమారుడు, యువ నాయకుడు సంభావు వినయ్ ఆర్థిక సహకారం తో ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో చుట్టు పక్కల గ్రామాలలో పేరెన్నికగన్న దాదాపు 50 క్రికెట్ టీమ్ లు పాల్గొననున్నాయి. ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసే ఈ క్రికెట్ పోటీలు సంక్రాంతికి ఒక నెల ముందుగా ప్రారంభమై సంక్రాంతి వరకు జరుగుతాయి. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అన్ని వసతులు సమకూర్చడంతో పాటు పోటీల్లో గెలుపొందిన టీములకు మొదటి బహుమతి గా 50వేలు, రెండవ బహుమతి గా 30 వేలు నగదును ఫైనల్ పోటీల రోజు బహుకరిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజంపేట ఇంచార్జి జగన్మోహన్ రాజు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోటీలు ఏర్పాటు చేసి గెలిచిన వారికి నగదు బహుమతులు అందజేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఎస్.వి. రమణ అభినందనీయుడన్నారు. అలాగే ఆయన కుమారుడు ఆయన బాటలోనే నడుస్తూ సమాజానికి సేవలు అందిస్తున్నాడన్నారు. అనంతరం యస్.వి.రమణను నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ, ఊటుకూరు నీటి సంఘం అధ్యక్షులు నామ హరినాథ్, భువనగిరి పల్లి గ్రామానికి చెందిన కేఎస్ నరసింహ,వెంకటేశ్వర్లు నాయుడు, సంజీవ రావు, నాగేశ్వర్ నాయుడు, శామీర్ భాష, గుల్జార్ భాష, చెంగల్ రాయుడు, సుబ్రమణ్యం, అదృష్ట, అమీనేని అజయ్, హరి, రాము యాదవ్, డియ్యాల రమణ , గోపాల్, సుధాకర్, వేణు, ఆనంద్, సతీష్ రాజు, ఈశ్వర , వరదయ్య, వెంకటస్వామి, శివ, పాండు, తేజ, మురళీ, సందీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

